ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 149 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఈశ్వర్ సాయి వ్యవహారం.. మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం

**జానపద కళాకారిణి మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం**

**న్యాయం జరగడం లేదనే మనస్తాపంతో ఈ తీవ్ర నిర్ణయం**

**గాయకుడు ఈశ్వర్ సాయిపై గతంలో పోలీసులకు ఫిర్యాదు**

**పరారీలో ఈశ్వర్ సాయి.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్**

**మాధురిపై ఈశ్వర్ సాయి భార్య కూడా పోలీసులకు ఫిర్యాదు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

ప్రముఖ జానపద కళాకారిణి మాధురి రాథోడ్ ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర కలకలం రేపింది. మరో జానపద గాయకుడు ఈశ్వర్ సాయిపై తాను చేసిన ఫిర్యాదు విషయంలో న్యాయం జరగడం లేదన్న తీవ్ర మనస్తాపంతో ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా, కుటుంబసభ్యులు సకాలంలో గమనించి, తలుపులు పగలగొట్టి ఆమెను రక్షించారు.

ఈశ్వర్ సాయి తనను పెళ్లి పేరుతో మోసం చేసి, శారీరకంగా వాడుకుని, ఆ తర్వాత వేధించాడని మాధురి రాథోడ్ గతంలోనే హైదరాబాద్‌లోని నర్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, ఏఐ టెక్నాలజీతో మార్ఫింగ్ వీడియోలు సృష్టించి తన పరువుకు భంగం కలిగించాడని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈశ్వర్ సాయిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద కేసు నమోదు చేశారు. అయితే, అతను పరారీలో ఉన్నాడని పోలీసులు ..మిగతా 2లో



### 2040 వరకు తెలంగాణలో
# కాంగ్రెస్‌దే అధికారం

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్**

**కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా**

**తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ ..మిగతా 2లో

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన
# డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్

**ఓటమి ఖాయం కావడంతో దోపిడీ చేస్తున్న కాంగ్రెస్**

**పాలను చేతకాక బూతు పురాణం చదువుతున్న రేవంత్**

**అసెంబ్లీలో తన గురించే ఎక్కువ మాట్లాడతారు, పట్టించుకోవద్దు**

**ఎర్రవల్లిలో శాసనసభాపక్ష సమావేశం**

**బిఆర్ఎస్ కార్యాచరణపై కెసిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారు తమ ప్రభుత్వం పోవడం ఖాయమని కాంగ్రెస్ నేతలకు అర్థమైందన్న కేసీఆర్, అందువల్లనే అడ్డగోలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పాలన చేతకాకే సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా బూతుపురాణం చేస్తున్నారని, అలాంటి వారితో చర్చలకు అసెంబ్లీకి రావాలా? అని నిలదీశారు. తన చావు కోరుతూ పదేపదే స్పీచ్‌లు ఇస్తున్నారని, అసెంబ్లీకి రావాలని ధర్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ ..మిగతా 2లో



### తెలంగాణలో 369
# ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**టెండర్లకు టీజీ రెడ్కో ఆహ్వానం**

**200 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు**

**టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో 169 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు టెండర్లు -**

**ఆరు క్లస్టర్లలో 200 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచడంతో చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులను భారీగా విస్తరించేందుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో) కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మొత్తం 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ కోసం ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లను (సీపీఓలు) ఆహ్వానిస్తూ టెండర్ల ప్రకటనను జారీ చేసింది. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వాటికి ..మిగతా 2లో

### 2029 నాటికి డ్రగ్స్ రహిత
# భారతదేశమే లక్ష్యం

**డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం: అమిత్ షా**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు.

"2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు ..మిగతా 2లో

### దిశానిర్దేశం కోల్పోయిన
# బీఆర్ఎస్ నాయకత్వం

**ధర్నాలు మాని అసెంబ్లీకి రండి**

**సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు**

**బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు**

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయ కత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ..మిగతా 2లో



# తెలంగాణలో 369 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**మొదటి పేజీ తరువాయి...**

అనుగుణంగా పబ్లిక్ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పెరుగుతున్న విద్యుత్తు వాహనాల మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ రంగం ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళిక చేసింది. దీర్ఘకాలికంగా, వాణిజ్యపరంగా నిలకడైన ఈవీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడమే టీజీ రెడ్కో ముఖ్య లక్ష్యం అని రెడ్కో ఎండీ ముషారఫ్ ఫారూఖీ పేర్కొన్నారు.

10 సంవత్సరాలపాటు కాంట్రాక్ట్ : హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ ప్రాంతాలను కవర్ చేస్తూ రెడ్కో సంస్థ ఏర్పాటు చేసిన 200 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఆరు క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన సీపీఓలు వీటి ఆపరేషన్, మెయింటెనెన్స్, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ బాధ్యతలను చేపడతారని, ప్రాజెక్టు కాంట్రాక్ట్ కాలం 10



సంవత్సరాలు ఉంటుందన్నారు. టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లోని 16 ప్రాంతాల్లో 169 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని చూస్తున్నామని రెడ్కో ఎండీ ముషారఫ్ ఫారూఖీ తెలిపారు.

టారిఫ్‌ను యూనిట్‌కు రూ.13 : ఎంపికైన సీపీఓలు సర్వే, డిజైన్, సరఫరా, సివిల్ వర్క్స్, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, కమిషనింగ్‌తో పాటు 10 సంవత్సరాల పాటు ఆపరేషన్, మెయింటెనెన్స్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పీఎం ఈ డ్రైవ్ పథకంలో భాగంగా అర్హులైన బిడ్డర్‌కు నిబంధనలకు లోబడి సబ్సిడీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రెండు ప్రాజెక్టుల్లోనూ వినియోగదారుల కోసం ఈవీ ఛార్జింగ్ టారిఫ్‌ను యూనిట్‌కు రూ.13 (+టా అదనం)గా నిర్ణయించామన్నారు. కాంట్రాక్ట్ కాలం మొత్తం ఇదే టారిఫ్ అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రూ.169 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు సెప్టెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు, 200 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు అదే రోజు ఉదయం 11 గంటలకు ప్రీ-బిడ్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బిడ్ల సమర్పణ ప్రక్రియ ఈనెల 08 నుంచి ప్రారంభమై 22న ముగుస్తుందని అన్నారు. టెండర్లను తెలంగాణ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్



**మొదటి పేజీ తరువాయి...**

సభ్యులకు కేసీఆర్ తెలిపారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని, నియోజకవర్గాల పునర్విభజన కచ్చితంగా జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలని ఆదేశించారు. సమావేశంలో తన గురించే ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తారని, పట్టించుకోకూడదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని, శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలని, స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలు ఎండగట్టాలని, ఉభయసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆదేశించారు. అసెంబ్లీలో ప్రజల అజెండానే బీఆర్ఎస్ అజెండాగా ఉండాలని వెల్లడించారు.

**నీళ్ల కోసం త్వరలో పాదయాత్ర చేస్తా**

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సమావేశంలో కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లానంటూ ప్రకటించారు. త్వరలోనే తాను స్వయంగా కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను సందర్శించనున్నట్లుగా బీఆర్ఎల్పీలో ప్రకటించారు. కేవలం కొద్ది మంది నేతలతో కాకుండా, ఏకంగా లక్ష మందితో కలిసి ఆ రెండు ప్రాజెక్టులను సందర్శిస్తానానని వెల్లడించారు. అంతేకాకుండా, రాష్ట్రంలో సాగునీటి సంక్షోభం, ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై ప్రజలను చైతన్యపరిచేందుకు నీళ్ల కోసం త్వరలోనే భారీ పాదయాత్ర కూడా చేపడతానని ప్రకటించారు. ఇక రేపటి నుంచి ప్రారంభం రాబోయే అసెంబ్లీ సమావేశాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూనే, మరోవైపు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను తీవ్రతరం చేయాలని కేసీఆర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.

# 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు.

పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్‌ను పునర్వ్యవస్థీకరించి, దాని సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్ షా చెప్పారు.

"మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్‌కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్‌లైన్‌ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్‌ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

మా పాలనలో కశ్మీర్ ప్రశాంతం!

ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో




పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

నక్సలిజం ఇప్పుడు గతమైపోయింది!

ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని అమిత్ షా అన్నారు. "తిరుపతి నుంచి పశుపతినాథ్ వరకు 'రెడ్ (మావోయిస్టు) కారిడార్' నిర్మించాలని కలలు కన్నవారు, నేడు ఆయుధాలు వీడి ప్రధాన స్రవంతిలో చేరారు. ఈశాన్య రాష్ట్రాలు కూడా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాయి. అక్కడ 11వేల మందికి పైగా యువకులు ఆయుధాలు విడిచిపెట్టారు. మేము కన్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. మాదక ద్రవ్యాల ముప్పును కూడా అదే పద్ధతిలో ఎదుర్కొంటాం" అని అమిత్ షా స్పష్టం చేశారు.

పరారీలో ఉన్న నేరస్తులను వెనక్కి రప్పిస్తాం!

2029 మార్చి నాటికి 100 జాతీయ, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం, 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడమే కేంద్రం లక్ష్యమని అమిత్ షా చెప్పారు. మార్చి 2029 నాటికి 100 జాతీయ మరియు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం మరియు 100 మంది పరారీలో ఉన్న నేరస్తులను దేశానికి తిరిగి తీసుకురావడం కేంద్రం లక్ష్యమని షా చెప్పారు. విదేశాల్లో దాక్కున్న, పరారీలో ఉన్న నేరస్తులను తిరిగి తీసుకురావడం కోసం తమ ప్రభుత్వం మిషన్-మోడ్ విధానంతో ముందుకు వెళ్తోందని అన్నారు. 2019 జులై నుంచి 2026 జులై మధ్య కాలంతో 36 దేశాల నుంచి 274 మంది మోస్ట్ వాంటెడ్ నేరస్థులను భారతదేశానికి తిరిగి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.



## జాతీయస్థాయి కరాటే పోటీలలో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ

**కొత్తకోట, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**

ఈనెల 5, 6 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కేంద్రంలో పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన 13వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కొత్తకోట కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీలు జీకే ఎం ఏ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 2000 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు వీరిలో కథ విభాగంలో అండర్ 8 సంవత్సరాల బాలికల విభాగంలో రుహయ్య బంగారు పతకం అండర్ 9 సంవత్సరావిభాగంలో విభాగంలో వి వైష్ణవి వెండి పతకం అండర్ 10 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో ప్రజమన్ రాజ్ వెండి పతకం, రాహుల్ బంగారు పతకం సాధించి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రకాలను అందించడం జరిగిందని వీరికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ జాఫర్ సాదిక్ ని వారు ప్రత్యేకంగా అభినందించారు. క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఇన్చార్జ్ కె మహేష్ పాల్గొన్నారు.



డాక్టర్ చల్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రముఖులు

## డాక్టర్ చల్మారెడ్డి సేవలు ఎనలేనివి

**డాక్టర్ ఎం ఎస్ వి చల్మారెడ్డి ఆశయాలను స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలి వక్తలు**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**

వనపర్తి పట్టణ కేంద్రంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చల్మా రెడ్డి చేసిన సేవలు మరువలేని అని వక్తలు కొనియాడారు. ఆదివారం పట్టణ కేంద్రంలో గల లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ చల్మా రెడ్డి దశదిన కార్యక్రమానికి పలువురు హాజరై ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ జి చిన్నారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు భారతీయత పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు రవీందర్ , బిజెపి సీనియర్ నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ , కొత్తకోట మండల నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీకి చెందిన బి కృష్ణ , శంకర్, లత పాటు అనేక పరివార క్షేత్రాల నుంచి విశ్వహిందూ పరిషత్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొని డాక్టర్ చల్మా రెడ్డి సేవలను గుర్తు చేశారు.

## ఈశ్వర్ సాయి వ్యవహారం.. మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం

**మొదటి పేజీ తరువాయి...**

చెబుతుండగా, అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు ఈశ్వర్ సాయి తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

పోలీసులు ఈశ్వర్ సాయిని అరెస్ట్ చేయకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, తనకు న్యాయం జరగడం లేదనే ఆవేదనతోనే మాధురి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు.

ఇదే వ్యవహారంలో మరో కోణం కూడా ఉంది. ఈశ్వర్ సాయి భార్య శరణ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్‌లో మాధురిపై ఫిర్యాదు చేశారు. ఒక హోటల్‌లో ఉన్న ఈశ్వర్ సాయి, మాధురి వద్దకు తాను వెళ్లగా, తనపై దాడి చేసి ఐఫోన్ లాక్కున్నట్టు ఆమె ఆరోపించారు. ఈ ఘటనపై కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. మొత్తం మీద మాధురి ఫిర్యాదు, శరణ్య ఫిర్యాదులపై పోలీసుల దర్యాప్తు పూర్తయితేనే ఈ వివాదంలోని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

**మొదటి పేజీ తరువాయి...**

చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, తెలంగాణలో 2040 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తేల్చిచెప్పారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తనే మొలకెత్తదని ఆయన ఎద్దేవా చేశారు.

## దిశానిర్దేశం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకత్వం

**మొదటి పేజీ తరువాయి...**

మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు.

# కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు..

**ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..**

**కాంగ్రెస్ 1000రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ ఆటో ర్యాలీ..**

**హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుతో ఆందోళన..ప్రభుత్వంపై పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తీవ్ర విమర్శలు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(ప్రభాత ఉదయం)**





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ఆటో ర్యాలీ పుఖాన్ బ్రిడ్జి నుండి హైదర్ షాకోట్ సన్ సిటీ బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ మీదుగా ఆరమైసమ్మ దేవాలయం వరకు తాగింది.అక్కడ ఆటో వాళ్ళని ఉద్దేశించి రాజేంద్రనగర్ ఇంచార్జ్ మాట్లాడడం జరిగింది.భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం పలు డివిజన్ల మీదుగా ఉత్సాహంగా కొనసాగింది.పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రైతులు,ఆటో కార్మికులు,నిరుద్యోగులు సహా వివిధ వర్గాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ర్యాలీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కేసీఆర్ రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ1000 రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ప్రజల మద్దతు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురవుతున్నారని కార్తీక్‌రెడ్డి ఆరోపించారు.రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు .రుణమాఫీ ,రైతుబంధు, పంటలకు మద్దతు ధర వంటి అంశాల్లో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.విత్తనాలు,ఎరువుల కోసం రైతులు మళ్లీ క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు.ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్తీక్‌రెడ్డి అన్నారు.సరైన ప్రత్యామ్నాయ ప్రణాళిక లేకుండా తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు.ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి కుటుంబాల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని అన్నారు.ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'మార్పు' పేరుతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకెళ్తోందని కార్తీక్‌రెడ్డి విమర్శించారు.ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా రాజకీయ ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బాధిత వర్గాల తరపున బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్‌రెడ్డి,మాజీ మేయర్ ప్రేమ్‌గౌడ్,బండ్లగూడ డివిజన్ అధ్యక్షుడు ఎన్.నాగరాజు,నవీన్,రవీందర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, రాము యాదవ్, అక్యాం రాఘవేందర్ యాదవ్,మైసిరెడ్డి, అశోక్‌కుమార్,జీవన్‌దాస్,ఎడ్లపాడు సూర్యం,రామస్వామి, గంజి రాజు,కొంపల్లి జగదీష్, సీనియర్ మహిళా నాయకురాలు శాంతినాయక్, సునీల్,వినోద్, మోహన్,రామకృష్ణ,సింహాచలం,పలు డివిజన్ల అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు,ఆటో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**420హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ ప్రజావాణిలో వినతిపత్రం**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(ప్రభాత ఉదయం)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నారు.ప్రభుత్వం ఏర్పడి 1000రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10గంటలకు రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందని,అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు శీలం తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.హామీల అమలులో జాప్యం కారణంగా వివిధ వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని,అమలు చేయాల్సిన హామీలపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేయనున్నారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించనున్నారు.నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు స్థానిక సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




ప్రదర్శనను తిలకిస్తున్న సుజాత్ పటేల్, సర్వరాజ్ సిద్ధిఖీ, హిదాయతుల్లా షఫీ లు

## మహ్మద్ ప్రవక్త జీవితం నేటి తరానికి మార్గదర్శనం

**బుద్వేల్, సెప్టెంబరు 6 (ప్రభాత ఉదయం)**

జమాతే ఇస్లామీ హింద్ రాజేంద్రనగర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పీడీపీ చౌరస్తా లోని రాయల్ హయత్ ఫంక్షన్ హాల్ లో మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలు, ఆయన చూపిన మార్గాలను వివరిస్తు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ను జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ మహ్మద్ అజారుద్దీన్ సాహెబ్ ప్రారంభించారు. గ్రాండ్ సీరహ్ ఎక్స్పో 2026 పేరుతో ఈ ప్రదర్శన ను ఏర్పాటు చేశారు. సీరహ్ కు సంబందించిన వివిధ అంశాలను ప్రతిబింబిస్తు 55కు పైగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మహ్మద్ ప్రవక్త జీవన ప్రయాణం, బోధనలు, విలువలు, మానవాళికి అందించిన సందేశాన్ని సందర్శకులకు వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా కుటు ంబాలు, పిల్లలు, యువత తో పాటు ఇతర సందర్శకులు మహ్మద్ ప్రవక్త జీవితాన్ని తెలుసుకోవడానికి, ఆయన కాలితీత బోధనలు నేటి దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమైనవో తెలుసుకున్నారు. కార్యక్రమం లో జమాతే ఇస్లామీ హింద్ రాజేంద్రనగర్ యూనిట్ అధ్యక్షులు జనాబ్ వికార్ అహ్మద్ సాహెబ్, స్థానిక నాయకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, సర్వరాజ్ సిద్ధిఖీ, ముజాహిత్ సికిందర్ లు పాల్గొన్నారు.



మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను తెలిపే ప్రదర్శనను ప్రారంభిస్తున్న జమాతే ఇస్లామీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ మహ్మద్ అజహరుద్దీన్ సాహెబ్



## శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించిన లక్ష్మీరాం హొరన్ అపార్ట్మెంట్ వాసులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

పవిత్ర శ్రావణ మాస చివరివారం సందర్భాన్ని పురస్కరించుకొని అత్తాపూర్ సర్కిల్ లోని లక్ష్మీరాం హొరన్ అపార్ట్మెంట్ వాసులు ఆదివారం ఇన్నర్ రింగ్ రోడ్డు చౌరస్తా శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమంలో మనోజ్ గుప్తా, సంజయ్, పవన్, మోహిత్ అగర్వాల్, హితేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి

## విద్యా వృద్ధి కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి**

**ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**రాజేంద్రనగర్ , సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

విద్యాభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కవాడిగూడలోని టీజీవో హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మధు కాలనీలోని కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ హెచ్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ బాబురావు లను మంత్రి కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందిస్తూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని కొనియాడారు.



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్

## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**బుద్వేల్, సెప్టెంబరు 6 (ప్రభాత ఉదయం) :**

ఈ నెల 1వ తేదీ రాత్రి 11 గంటల సమయంలోమైలార్దేవుపల్లి పల్లెచెరువు వద్ద రౌడీ షీటర్ గా ఉన్న లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప కు చెందిన ఖాజీ సోహెల్ (26) ను హత్య చేసిన సయ్యద్ అర్షద్, మహ్మద్ అబ్దుల్ రహీమ్, మహ్మద్ ఇషాక్ లను మైలార్దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను ఆదివారం రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ వెల్లడించారు. మృతుడు మహ్మద్ ఖాజీ సోహెల్ కు నిందితులకు మధ్య పాత కక్షలు ఉన్నాయి. గంజాయి విక్రయానికి సంబందించిన విషయంలో వీరికి గొడవలు ఉన్నాయి. అదే మనస్సులో పెట్టుకుని ఈ నెల 1వ తేదీ రాత్రి మహ్మద్ ఖాజీ సోహెల్ ను నిందితులు తీసుకువెళ్లి మద్యం త్రాగించారు. అనంతరంస్కూటర్ పై పల్లెచెరువు వైపు తీసుకువెళ్లిన మహ్మద్ అబ్దుల్ రహీమ్, మహ్మద్ ఇషాక్ లు కత్తులతోదాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతుడిని హత్య చేసిన విషయాన్ని సయ్యద్ అర్షద్ కు తెలుపగా అతను కూడా సంఘటన స్థలానికి వెళ్లి ఖాజీ సోహెల్ మరణించాడని తెలుసుకున్న తర్వాత అక్కడ ఉన్న కత్తులను తీసుకుని ఉడంగడ్డ కల్లు దుకాణం వెనుకాలకు వెళ్లి హత్య సమయంలో దరించిన బట్టలనుఅక్కడ ఉన్న చెత్త కుప్పల వద్ద వేసి కాల్చివేశారు. ఖాజీ సోహెల్ తండ్రి అలీనగర్ కు చెందిన మహ్మద్‌ఖాజా మియ చేసిన ఫిర్యాదు తో రంగ ప్రవేశం చేసిన పోలీసులు, సీసీ పుటేజీ ల ఆధారంగా నిందితులుమహ్మద్ అబ్దుల్ రహీమ్, మహ్మద్ ఇషాక్, సయ్యద్ అర్షద్లను అరెస్ట్ చేశారు. ముగ్గురిని రిమాండ్ కుతరలించారు. ఈ కేసు ను చేదించడంలో మైలార్దేవుపల్లి పోలీసులను అభినందించారు.

## టిజిఎస్ జి డిసిఎఫ్ఎల్ చైర్ పర్సన్ సరితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం గద్వాల పట్టణంలోని ఆమె నివాసంలో ధరూర్ మండల నాయకులు పార్చర్ల అంజినాయుడు పూల బొకె అందిస్తూ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజేంద్రనగర్‌లో కన్నుల పండుగగా గణేష్ ఆగమన్ వేడుకలు

**శివరాంపల్లిలో అంగరంగ వైభవంగా నిర్వహణ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**డీజేలు,ఆకర్షణీయ విద్యుత్‌దీపాలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా 'శివరాంపల్లి కా రాజా'**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లిలో గణేష్ ఆగమన్ 2026వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి.శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కన్నుల పండువగా సాగాయి.అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శివరాంపల్లితో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.విఘ్నేశ్వరుడి విగ్రహానికి ఘనంగా స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఆగమన్ వేడుకల్లో భక్తుల సందడి నెలకొంది.నాలుగేళ్లుగా ఘనంగా ఆగమన్ వేడుకలు శివరాంపల్లి కా రాజా ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా గణేష్ ఆగమన్ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు పలకల సాయిచంద్ తెలిపారు.ప్రతి ఏడాది భక్తుల భాగస్వామ్యంతో వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈసారి కూడా వేడుకలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్‌కు చెందిన సుమారు 30మంది సభ్యులు భక్తిశ్రద్ధలతో సమన్వయంతో పనిచేశారని తెలిపారు.భక్తులను ఆకట్టుకున్న విద్యుత్‌దీపాలంకరణలు..

గణనాథుడికి 'శివరాంపల్లి కా రాజా'గా నామకరణం



చేసి ప్రత్యేక అలంకరణలతో ఆగమన్ వేడుకలను నిర్వహించారు.ఆకర్షణీయమైన విద్యుత్‌దీపాలంకరణలు,భక్తి గీతాలు,డీజేలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.గణనాథుడి ఊరేగింపును తిలకించేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో శివరాంపల్లి ప్రధాన రహదారులు భక్తులతో కిటకిటలాడాయి.

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు..**

గణేష్ ఆగమన్ వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తీసుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.చిన్నారులు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది.గణనాథుడి ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొని జై బోలో గణేశ్ మహారాజ్ అంటూ నినాదాలు చేశారు.

**ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు..**

ఈ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,ప్రాంతం అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు.వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు,భక్తులకు అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.ఐక్యంగా నిర్వహించిన యువత గణేష్ ఆగమన్ వేడుకలను విజయవంతం చేసేందుకు అసోసియేషన్ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.వేలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించింది.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు శివరాంపల్లి ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఘనమైన ప్రారంభాన్ని అందించాయి.భక్తి,సామాజిక ఐక్యతకు ప్రతీకగా వేడుకలు గణేష్ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా ప్రజలను,యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పలకల సాయిచంద్ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం స్థానికుల సహకారంతో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది కూడా గణేష్ ఆగమన్ వేడుకలకు భారీ స్పందన లభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు,స్థానిక ప్రజలు,అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాబోయేది మన ప్రభుత్వమే.. ప్రతి సంక్షేమ పథకాన్ని అమలుపరుస్తాం





### ఇది ప్రజా పాలన కాదు.. వెయ్యి రోజుల పీడ పాలన..

### రేవంత్ రెడ్డి రాక్షస పాలనకు త్వరలోనే చరమగీతం..

### ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతర పోరాటం..

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని గత రెండున్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసపూరిత హామీలు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో మహిళలతో కలిసి భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, పేదలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో సంక్షేమం--అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిందని, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గతంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. "రాబోయేది మన ప్రభుత్వమే.. ప్రతి సంక్షేమ పథకాన్ని తిరిగి అమలుపరుస్తాం. ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం" అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారని, ప్రజా వ్యతిరేక పాలనకు త్వరలోనే చరమగీతం పాడటం ఖాయమని గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు సపానా దేవ్, మెట్టు కుమార్ యాదవ్, అంజయ్య, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసిలు శ్రీకాంత్ గౌడ్, బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, ఉపేందర్, మేరాజ్ ఖాన్, పృథ్వీరాజ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆటో కార్మికులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### శ్రీ వాగ్దేవి పాఠశాలలో టీచర్స్ డే వేడుకలు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

గురువు దేవో భవ అనే నినాదం ఆదివారం శ్రీ వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో ప్రతిధ్వనించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాల-2, గ్లోరియస్ పాఠశాల, వ్యాస పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులు కలిసి సంయుక్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్, పటాన్చెరు ఎంఈఓ నాగేశ్వరావు, జిన్నారం ఎంఈఓ విజయ్ కుమార్ లు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ పాఠశాల సహాయ నిర్వాహకులను ఘనంగా సన్మానించి, "సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అమూల్యం. వారి మార్గదర్శకత్వం లేకుండా ఏ విద్యార్థి భవిష్యత్తు కూడా సాధ్యం కాదు" అని ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. పాఠశాల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించబడ్డారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను రంగులమయంగా మార్చుకున్నారు. సరదా ఆటలు, పాటలు, నృత్యాలతో ప్రాంగణం ఉత్సాహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా శ్లోక పాఠశాల వ్యవస్థాపకుడు హరికృష్ణా రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండెంట్ సింహాచలం, గీతాంజలి రోబోటిక్స్ పాఠశాల కరెస్పాండెంట్ డి. కృష్ణ కిషోర్, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభు కుమార్, కిరణం పాఠశాల కరెస్పాండెంట్ నాగబాబు, ఇంచార్జులు సాగరిక, రమ్య, సుష్మ, గిరిజ, పవిత్ర, రష్మితతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో చార్మినార్‌కు పోలీసుల బ్రేక్..

### అందెల శ్రీరాములు అక్రమ అరెస్ట్..

### తెలంగాణ విమోచన జైత్రయాత్రకు అనుమతి నిరాకరణ..

### పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి

### అరెస్ట్ అప్రజాస్వామికమన్న కొండా

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(ప్రభాత ఉదయం)**





తెలంగాణ విమోచన జైత్రయాత్రలో భాగంగా నిర్వహించ తలపెట్టిన 'చలో చార్మినార్' కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములును పోలీసులు అరెస్ట్ చేసి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత నెల 22న చలో చార్మినార్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ అందెల శ్రీరాములు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనుమతి ఇవ్వకుండా పోలీసులు కార్యాలయానికి నోటీసులు అంటించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య పద్ధతిలో జైత్రయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయితే కార్యక్రమానికి అనుమతి నిరాకరించడంతో పాటు అందెల శ్రీరాములును అరెస్ట్ చేయడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందెల శ్రీరాములు అరెస్ట్ విషయం తెలుసుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి కూడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అందెల శ్రీరాములును పరామర్శించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి డీసీపీ రాఘవేంద్రను కలిసి అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అందెల శ్రీరాములు అరెస్ట్ అప్రజాస్వామికమని ఆరోపించారు. తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియజేయడమే చలో చార్మినార్ జైత్రయాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాల్సిన కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం,అందెల శ్రీరాములును అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. అనుమతి కోసం ముందుగానే దరఖాస్తు చేసినప్పటికీ పోలీసులు అనుమతి ఇవ్వకుండా చివరి నిమిషంలో నోటీసులు జారీ చేసి అరెస్ట్ చేయడం పట్ల బీజేపీ నాయకులు ప్రశ్నించారు. చలో చార్మినార్ కార్యక్రమాన్ని అడ్డుకోవడం ద్వారా తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని,శాంతియుతంగా నిర్వహించాలనుకున్న కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.







# శ్రావణమాస సామూహిక యజ్ఞం ఘనంగా నిర్వహణ

### 54 జంటలతో పూర్ణాహుతి.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న హిందూ బంధువులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని దయానంద విద్యాసమితి ప్రాంగణంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సామూహిక యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇంటింటా, పల్లెపల్లెలో నిత్య అగ్నిహోత్ర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం 54 జంటలతో సామూహిక యజ్ఞం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్‌లోని శ్రీ పాణిని ప్రభాత కన్యా విద్యాలయం నుంచి విచ్చేసిన బ్రహ్మత్వం:- సవితా ఆచార్య, వేదరత్న ఆచారిణి ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. భగవంతుని ధ్యానంతో పాటు ఆమె అందించిన వేదబోధనలు, ఆధ్యాత్మిక ఉపదేశాలను యజ్ఞంలో పాల్గొన్న జంటలు, భక్తులు శ్రద్ధగా ఆలకించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో సామూహిక యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 54 జంటలు పాల్గొన్నారని దయానంద విద్యాసమితి పాఠశాల కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య తెలిపారు. వచ్చే సంవత్సరం మరింత మంది జంటలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని యజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి, హెడ్మాస్టర్ సత్యకుమార్, హరిచరణ్, సంపత్ కుమార్, గోపి మాస్టర్, శివకుమార్, కిరణ్, తిమ్మన్న, కళ్యాణ్, చంద్రమౌళి, డి.అరవింద్, అనిత, వరలక్ష్మి, సుజాత, రూప, కళ్యాణి, హేమలత, గౌతమి, మహేశ్వరి, లక్ష్మి, తారా భాయ్, పల్లవి తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. వేదమంత్రాల ఘోషతో మార్మోగిన దయానంద విద్యాసమితి ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



# మాధవన్ కుంటలోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

బొల్లారం జీహెచ్ఎంసీ 272వ డివిజన్ పరిధిలోని మాధవాని కుంటలోకి డ్రైనేజీ, మురుగు నీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ బొల్లారం పట్టణ అధ్యక్షుడు కె.జే.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో బొల్లారం ప్రజలకు తాగునీటిని అందించిన మాధవన్ కుంట ప్రస్తుతం మురుగు నీరు చేరడంతో తీవ్రంగా కలుషితమవుతోందని ఆనంద్ కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంటలో బొల్లారం ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం నిర్వహించడంతో పాటు, మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేస్తారని తెలిపారు. కుంటలోకి చేరుతున్న డ్రైనేజీ లైన్‌ను తక్షణమే వేరుచేసి, ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా మురుగు నీటిని బయటకు మళ్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కుంట చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మాధవాని కుంటలోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, బొల్లారం ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపడతారని ఆశిస్తున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కె.జే.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి తెలిపారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**

విద్యుత్ సమస్యలు తీర్చాలని రైతులు సబ్ స్టేషన్‌ను ముట్టడించి ఆందోళన చేపట్టారు. ఆదివారం గట్టు మండలం ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ రైతులు ముట్టడించారు. సాగునీటి కోసం సరైన విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తామని ఓట్లప్పుడు రైతులకు హామి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనేడు.. అదికారంలోకి వచ్చాక నిరంతర విద్యుత్ సరఫర చేయకపోవడంతో పంట చేనులుఎండిపోతున్నాయని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. . లో వోల్టేజ్‌తో మోటార్లుకాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు తరలి రావాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 6 (ప్రభాత ఉదయం)**

సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ వంతు ఉద్యమ బాధ్యతగా భారీ ఎత్తున తరలివచ్చి పోరాటంలో భాగస్వాములు కావాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడుగుల రాములు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈనెల 10న తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం జరిగినతెలంగాణ ఉద్యోగ సంఘం జక్కోజు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని పదే పదే అదే పనిగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తూ ఉద్యోగులను రోడ్ల మీదకి లాగడం ప్రభుత్వాలకు మంచిది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "2023 జూలై నుండి రావలసిన పి. ఆర్.సి ని, బకాయి పడ్డ 6 డి.ఏ లను, రిటైర్మెంట్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించి,సి పి ఎస్ ను రద్దు చేసి ఓ. పి ఎస్. పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలవంతంగా హెల్త్ కార్డులను కట్టబెట్టి అక్రమంగా జీతం కటింగ్ చేసే దుర్మార్గ విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు . రెండు సంవత్సరాలు గడువు కోరడం సమస్యలను దాటవేయడమేననీ అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ముఖ్య సమన్వయకర్త ఎండి ఫయాజ్ అలీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి, సాదు రాజలింగం నాయకులు కత్రోజూ రమేష్ ,వీరన్న పటేల్ మాడూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 6 (ప్రభాత ఉదయం)**




కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ (ఆపదలో సహాయానికి రా) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా ఆసరా ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. మొక్కలు నాటడం, పచ్చదనం--పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఓటరు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ సంస్థ సమాజ సేవలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి రక్తదానం ద్వారా సహాయం అందించడంలో ఆసరా ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మేయర్ కొనియాడారు. సేవా కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆసరా ఫౌండేషన్ రూపొందించిన "మట్టి వినాయకుడిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వాల్ పోస్టర్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలందరూ వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పోలిస్తే పర్యావరణంపై ప్రతికూల ప్రభావం తక్కువగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇంటివద్దనే మట్టి వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసుకుని, అనంతరం ఆ మట్టిని పూల మొక్కలు, మొక్కల పెంపకానికి వినియోగించుకోవచ్చని ప్రజలకు సూచించారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, "మట్టి వినాయకుడు -- పర్యావరణానికి మేలు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, సంస్థ సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎం. రవి చందర్, వి. అద్వైత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## యువ సమరభేరి సభ అపూర్వ విజయాన్ని సాధించడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో భయం మొదలైంది

### బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 6 (ప్రభాత ఉదయం)**

కరీంనగర్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన విద్యార్థి, యువ సమరభేరి సభ అపూర్వ విజయాన్ని సాధించడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో భయం మొదలైందని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ అన్నారు. సభ సక్సెస్ కాలేదంటూ మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడటం బీజేపీ పార్టీ భయానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రెండుసార్లు ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ నగరపాలక సంస్థలో అధికారానికి వచ్చి ఆరు నెలలు గడిచిన కేంద్రం నుంచి ఒక్క రూపాయి నిధులు తీసుకురాకుండా, కేవలం జనరల్ ఫండ్స్‌తో ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఏళ్లు గడుస్తున్నా రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేయకపోవడమే బండి సంజయ్ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మరోవైపు నగరంలో పారిశుధ్యం పడకేసిందని, మేయర్‌గా కోలగాని శ్రీనివాస్ పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. అధికారులపై మేయర్‌కు నియంత్రణ లేదని విమర్శించారు. నగర సమస్యలపై సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్, షేక్ యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి- మహేష్,నందెల్లి రమాదేవి, దిండిగాల మహేష్, కంసాల శ్రీనివాస్, ఎడ్ల అశోక్, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, నక్క కృష్ణ, జక్కని ఉమాపతి, నాయకులు గడ్డం ప్రశాంత్ రెడ్డి, సుంకి శాల సంపత్ రావు,నేతి రవివర్మ, గంగాధర చందు, పటేల్ సుధీర్ రెడ్డి, నారదాసు వసంతరావు,అరే రవి, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి,నయీమ్, చేతి చంద్రశేఖర్, మంతిని కిరణ్, పిట్టల శ్రీనివాస్, మిడిదొడ్డి నవీన్, చొక్కారపు చంద్రం మేచినేని పవన్, మహిళ నాయకురాల్లు కంజర్ల రేణుక,గంటల రేణుక,పలువురు బారసా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే జియంఆర్

## రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, హార్టికల్చర్ పరికరాల పంపిణీ

**కొత్త కోట, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**




కొత్తకోట మండలం నాటవెల్లి తండా గ్రామపంచాయతీలో కొత్తకోట, మదనపురం మండలాల రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, హార్టికల్చర్ ఎక్విప్‌మెంట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులకు స్ప్రింక్లర్లు, వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించడంతోపాటు రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందజేస్తోందని తెలిపారు. రైతుబంధు పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన అనేక సబ్సిడీలను నిలిపివేసిందని ఎమ్మెల్యే జిఎంఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అవసరాలను గుర్తించి వ్యవసాయ రంగానికి తిరిగి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేసుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉ ంటాయని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతులు అండగా నిలిచి, ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జియంఆర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ , ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ముల్కాల మల్లేశం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 6 (ప్రభాత ఉదయం)**



హైదరాబాదులోని గాంధీభవన్ లో జరిగినటువంటి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశంలో కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ముల్కల మల్లేశం ను ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమిస్తూ ఆదివారం టిపిసిసి ఎస్ సి సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు విడుదల చేశారు. తన నియామకం పట్ల ముల్కల మల్లేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు




## దంతనూరు లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

### బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, సెప్టెంబర్ 6 (ప్రభాత ఉదయం)**

మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దంతనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శు భాకాంక్షలు తెలియజేసి, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా జరిగిన శివుని జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్ర పూజలు

**కొత్త కోట, సెప్టెంబర్ 6(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో ఆదివారం శ్రావణమాసం శివుని జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీకోటిలింగేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం అనగా పదకొండు సార్లు పదకొండు రకాల అబిషేక ద్రవ్యాలతో అభిషేకం చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించి మహామంగళహారతి సమర్పించడం జరిగింది. భక్తులు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకొని శ్రీకోటిలింగేశ్వరస్వామివారిని , స్వర్ణ కవచ పంచలోహ శివలింగాన్ని ధర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసుకొన్నారు. అనంతరం భక్తులకు ఆలయకమిటి అన్నదానం చేశారు.






# సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 6 (ప్రభాత ఉదయం)**

శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగగా సాగాయి. పాఠశాల విద్యార్థులు, చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల సాంప్రదాయ వేషధారణలతో అలరించారు. వారి ముద్దులొలికే రూపాలు, రంగురంగుల దుస్తులు పాఠశాల ప్రాంగణానికి సరికొత్త పండుగ శోభను తీసుకువచ్చాయి. విద్యార్థులు శ్రీకృష్ణుని లీలలు, జీవిత విశేషాలను ప్రతిబింబించేలా భక్తిపాటలకు నృత్యాలు, కోలాటాలు చేస్తూ వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఉట్టి కొట్టే పోటీలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, కేరింతలు కొడుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మాష్టమి విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరూ భగవానుని బోధనలను, సత్య మార్గాన్ని అనుసరిస్తూ జీవితంలో ఉత్తమ విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల సందడి, భజనల కోలాహలంతో సరస్వతీ శిశు మందిర్ ఆవరణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, కొత్తూరి ముకుందం, కడార్ల సూర్యనారాయణ, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, కోట లక్ష్మారెడ్డి, పులల శ్యామ్, ఎలగందుల శ్రీనివాస్, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608